నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 18 జూన్ 2025
పేజీలు 8





# మా ఊరికి రండి సార్...

- రాయచోటి ఘటన నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా కలెక్టరుకు పలువురి విజ్ఞప్తి
- రెవెన్యూ కార్యాలయాలపైనా దాడులు చేయాలని సూచిస్తున్న పరిశీలకులు
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న కబ్జా సంబంధిత పోస్టులు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాయచోటిలో నకిలీ రెవెన్యూ రికార్డులు, డీకేటీ పట్టాలు సృష్టిస్తున్న రెవెన్యూ సిబ్బంది ఇళ్లలో తనిఖీలు చేపట్టి కొరడా ఝుళిపించిన నేపథ్యంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లోనూ ఇలాంటి దాడులు నిర్వహించాలనే డిమాండ్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మా పక్క కూడా కబ్జాదారులు ఎన్నో అక్రమాలు చేశారని, రెవెన్యూ కార్యాలయాలు అవినీతి కూపాలుగా మారిపోయాయని ఆ పోస్టుల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరైతే కబ్జాల లిస్టు కూడా పెట్టేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు విచ్చలవిడిగా జరిగాయి. ప్రభుత్వం మారాక కొంతకాలం కొత్త కబ్జాలు తెర వెనక్కి వెళ్లిపోయాయి. గతంలో చోటు చేసుకున్న కొందరి కబ్జాలపై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు కూడా తీసుకుంది. అయితే మళ్లీ కొంతకాలంగా కబ్జాదారులు కళ్లు తెరిచారు. రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుని పాత కబ్జాలను నిలబెట్టుకోవడం, కొత్త కబ్జాలకు సన్నాహాలు చేయడం వంటివి చేస్తున్నారు. రాజంపేట, పుల్లంపేట, పెనగలూరు, నందలూరు, సుండుపల్లి, వీరబల్లి తదితర మండలాల్లో ఈ పోకడలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**ప్రాధాన్యత కోల్పోతున్న పీజీఆర్ఎస్**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పీజీఆర్ఎస్ (ప్రజాసమస్యల పరిష్కార వేదిక) కూడా అప్రతిష్ట మూట కట్టుకుంటోంది. చిన్నాచితకా సమస్యలు, పెద్దగా ప్రాధాన్యత లేనివి అయితే పరిష్కారం అవుతున్నాయిగానీ, ఏ మాత్రం ప్రాధాన్యత ఉన్నా, చర్యలు తీసుకోవాల్సింది బలవంతులపైన అయినా ఆ సమస్యలు పరిష్కారం కావడం లేదు. అయితే ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం సీరియస్ గా ఉండటంతో అధికారులు గడువు లోపల సమస్యను పరిష్కరించేసినట్లు రాసి పంపేస్తున్నారు. దీన్నికూడా గుర్తించిన ప్రభుత్వం ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి మరీ మీ సమస్య పరిష్కారం అయ్యిందా, లేదా అని అడిగి మరీ ఆ ఫిర్యాదును మళ్లీ అధికారులకు పంపే ఏర్పాట్లు చేసింది. అయినప్పటికీ అధికారులు మిగతా 2లో

# బ్రహ్మంగారి వారసులొచ్చారు...!

- అన్ని కాలజ్ఞానాలు వాళ్లే చెప్తారు,,
- రాజంపేట నియోజకవర్గ ప్రజలకు భవిష్యత్తు కూడా వాళ్ళే చెప్తారూ,,,
- సోషల్ మీడియా వేదిక హంగామా చేస్తుంది బ్రహ్మంగారి వారసులు,,,
- వారి భవిష్యత్తు వారికి తెలియదు,,,
- పెద్ద పెద్ద వారి మనసులో ఏముందో కూడా ఇల్లే చెప్తారు,,,
- చిడతల అప్పారావు క్యారెక్టర్‌లో ఊహాగానాలు,,,
- సోషల్ మీడియాలో రాజంపేట ప్రజలకు హాస్యం అందిస్తున్న కాలజ్ఞాన బ్రహ్మలు

2లో








### ప్రభుత్వ కాలేజీలో విద్యార్థుల స్కోరు జోరు...!

# అభివృద్ధిలో బేజారు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల1997 సంవత్సరంలో ప్రారంభించి నేటికీ 28 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కళాశాల ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. మండలంలో ఒకే ఒక జూనియర్ కళాశాల ఉన్న కనీసం రోడ్డు,తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు కావలసిన తరగతి గదులు లేకపోవడంతో కాలేజీలో చేరాలని అనుకున్న విద్యార్థులు కూడా వేరే కాలేజీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాత్రి వేళల్లో కాలేజీ ఆవరణంలో అసాంఘిక కార్యక్రమాలకు నిలువగా మారింది. కళాశాలలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సర విద్యార్థులు సుమారు 250మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయినప్పటికీ 2024/25 సంవత్సరంలో మండలంలోని చౌడసముద్రం గ్రామానికి చెందిన ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసికి చెందిన మిగతా 2లో



## కలెక్టర్‌కు స్వాగతం పలికిన రెవెన్యూ సిబ్బంది



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అక్కడు పనిచేసే ప్రభుత్వ అధికారులతో ప్రతి ఒక్కరితో మాట్లాడి ఇక్కడ ఉన్న సమస్యలను గురించి తెలుసుకోవడం జరిగిందని అంతేకాకుండా ప్రజల దగ్గర నుంచి ఏ సమస్య వచ్చినా తక్షణం సమస్యను అప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని అధికారులు ఆదేశించిన కలెక్టర్ చామకూరి శ్రీధర్ . అంతేకాకుండా ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లె తహసిల్దార్ని సన్మానించిన టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి సునీత



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం యమని తహశీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ మహిళా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కటికం సునీత మరియు తెలుగుదేశం పార్టీ బూత్ ఇంఛార్జి , అబ్జర్వర్ కటికం నాగరాజు మణి మొదలగు వరు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## పార్టీకి కట్టుబడి పనిచేసిన వారికే గుర్తింపు టిడిపి పరిశీలకుడు ఏ.రెడ్డప్ప.

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో టిడిపి నాయకులతో మంగళవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ మరియు తంబళ్లపల్లె మండల పరిశీలకులు ఏ రెడ్డప్ప సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశంలోనే క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని ప్రతి ఒక్కరూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని హితవు పలికారు.మండలంలోని తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులు గత ఐదేళ్ల అరాచక, దౌర్జన్య వైకాపా పాలనలో ఎదుర్కొన్న కష్టాలు, పోలీస్ కేసులు, ఆర్థికంగా నష్టపోయిన విషయాలను పరిశీలకులకు క్షుణ్ణంగా వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అరాచకాలు , డబ్బు, మద్యం విరజిమ్మినా వారిని ఎదుర్కొని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కష్టపడి స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం పై ఆవేదనతో వివరణ ఇచ్చారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసిన సీనియర్లు, యువత, మహిళలు ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని టిడిపి నాయకులు మూకుమ్మడిగా పరిశీలకులకు నివేదించారు. అనంతరం పరిశీలకుడు ఏ రెడ్డప్ప మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన తెలుగుదేశం శ్రేణులతో పాటు గతంలో కొన్ని ఇబ్బందుల తో పార్టీ మారి తిరిగి వచ్చినా నిష్పక్షపాతంగా పనిచేసిన వారికి కూడా తగిన గౌరవం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపిలో గ్రూపులు సహించరని పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వర్గ విభేదాలు పక్కన పెట్టి ఏకతాటిపై నిలిచి అవినీతి వైకాపా ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని సూచించారు. పార్టీ కోసం కేసులు ఎత్తివేయడానికి కృషి చేస్తామని నేటికీ టిడిపి కుటుంబ సభ్యులపై దాడి చేసిన వైకాపా మూకలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రేపటినుండి మండలంలోని 21 పంచాయతీలకు చెందిన టిడిపి నాయకులతో సమీక్షలు నిర్వహించి వారి అభిప్రాయాలను వ్రాత మూలకంగా తీసుకొని అధిష్టానానికి చేరవేస్తామని తుది నిర్ణయం పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ సమీక్షలో పరిశీలకుడు రెడ్డప్పతోపాటు రాజు, రామకృష్ణారెడ్డి, మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీలక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కే ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ కాలేజీలో విద్యార్థుల స్కోరు జోరు...!

# అభివృద్ధిలో బేజారు...

**(మొదటి పేజీ తరువాయి)**విద్యార్థిని జి లలిత 934 మార్కులు సాధించి కాలేజీలో మొదటి స్థానంలో నిలిచింది.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభోత్సవానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మరియు తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కూడా వచ్చి విద్యార్థులతో కలిసి భోజనం చేసి పథకాన్ని ప్రారంభించారు.కళాశాల యజమాన్యం వారికి కూడా అభివృద్ధికి తోడ్పడాలని వేడుకున్నారు. కళాశాల అభివృద్ధి బాటలోకి వస్తే మరి కొంతమంది విద్యార్థులు చేరి కళాశాల మొదటి స్థానంలో చేరుతుందని కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు తెలిపారు.

**కళాశాల అభివృద్ధికి ప్రోత్సహిస్తే మొదటి స్థానంలో నిలుస్తాం**



ములకలచెరువు మండలంలోని కాల్వపల్లి, చౌడ సముద్రం, బురకాయలకోట మరియు సమీప గ్రామాల నుండి విద్యార్థులు మా కళాశాలలో అధ్యాపకులు మంచి విద్య బోధిస్తున్నారని, మంచి ఫలితాలు సాధిస్తున్నామని విషయం తెలుసుకొని కళాశాలలో చేరాలని వచ్చి చూసిన తర్వాత మరో కాలేజీలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని,పదో తరగతి పాసైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతూ గ్రామాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం చేసి తమ కాలేజీలో మీ పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు.కళాశాలలో విద్యార్థులు కావలసిన అన్ని సౌకర్యాలు ఉంటే ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు తీసుకొస్తామని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు.

**ప్రైవేటు కళాశాలలకు దీటుగా మాకు విద్య బోధిస్తున్నారు... ఇంటర్ సెకండియర్ విద్యార్థిని శిరీష**

మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రైవేట్ కాలేజీకి ధీటుగా మా అధ్యాపకులు విద్యను బోధిస్తున్నారని కాకపోతే మాకు కావలసిన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాపై దయవుంచి సంబంధిత అధికారులు స్పందించి మా కళాశాల అభివృద్ధికి తోడ్పడితే మేము మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతామని విద్యార్థిని తెలిపారు.



## మా ఊరికీ రండి సార్...

**(మొదటి పేజీ తరువాయి)**ప్రజల ఫిర్యాదులకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయచోటి మండల కేంద్రంలోను, శిబ్యాల గ్రామంలోనూ రెవెన్యూ అధికారుల ఇళ్లలో తనిఖీలు చేసి మరీ తప్పుడు పత్రాలు స్వాధీనం చేసుకోవడం మంచి పరిణామమని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే విధమైన దాడులను రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా నిర్వహిస్తే విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తాయని కలెక్టరుకు సూచిస్తున్నారు.

# బ్రహ్మం గారి వారసులొచ్చారు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బ్రహ్మంగారి కాలజ్ఞానం అందరికీ తెలిసిందే. ఆయన భవిష్యత్తులో జరగబోయే విషయాలను ముందుగానే చెబుతారని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం. ప్రస్తుతం ఆయన వారసురులుగా కొంతమంది చిడతల అప్పారావు లు రాజంపేట నియోజకవర్గంలో జరగబోయే రాజకీయ పరిణామాలను ముందే ఊహించి చెప్పేస్తున్నారు. అది ఎలాగంటే ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మనసులో ఏముంది, యువనేత మనసులో ఏముంది, దేశ ప్రధాన మంత్రి మనసులో ఏముంది, అలాగే రాజంపేట ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో అని ప్రజల అభిప్రాయాలను,నేతల అభిప్రాయాలను ఈ వారసులే సోషల్ మీడియా లో ప్రచారం చేస్తూ రాజంపేట నియోజకవర్గ ప్రజలకు హాస్యం అందిస్తున్నారు.ఇలాంటి కాలజ్ఞాన ప్రచారాలు సదరు వ్యక్తులకు ఎలాంటి ఉపయోగం ఉందో గాని ఈ మహా మేధావులు చేస్తున్న హంగామా చూసి నిజంగానే మేము ఇలా ఆలోచిస్తున్నామా అని వారికే అనుమానం వచ్చేలా ,ఆశలు లేని వారికి ఆశలు రేకెత్తించేలా ఉంటాయి.అయితే ఈ బ్రహ్మంగారి వారసులు చెప్తున్న కాలజ్ఞానం తో రాష్ట్ర రాజకీయాలు కూడా ప్రభావితం అయ్యేలా ఉంటాయని ఊహించుకుంటున్న ఈ వీరుల ప్రకటనలు ముసలి వారిని పట్టుకొని ఏరు ఈదినట్లుగా ముసలి వారు అవతలకు పోరు ,నమ్ముకున్న వారు నట్టేట మునిగేలా ఉన్నాయి.మొత్తానికి రాజంపేట నియోజకవర్గ ప్రజలకు మంచి కాలజ్ఞాన బ్రహ్మంగారి వారసులు సోషల్ మీడియాలో అందుబాటులో ఉన్నారు. కావున వీరి దగ్గర మనసులో లేనివి కూడా ముందుగానే గ్రహించి చెప్పగల శక్తి ఉంది. కావున భవిష్యత్ కామెడీ బ్రహ్మలను ప్రజలు వినియోగించుకోవాలని పలువురు మనవి చేస్తున్నారు. అయితే ఎన్నో ఒత్తిడిలో ఇబ్బందులు పడుతున్న రాజంపేట నియోజకవర్గ ప్రజలకు ఈ చిడతల అప్పారావు లు ఎంతో కొంత హాస్యాన్ని అందిస్తూ అంతా ఎంతో ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారు.




## ఓం బీమ్ క్రీం ఐస్ క్రీం

అందరూ రాజకీయ హాస్యబ్రహ్మలు తమకు నచ్చిన వారిని, తాము మెచ్చిన వారిని ప్రజలలో గుర్తింపు తెచ్చేందుకు ఓం భీమ్ క్రీం ఐస్ క్రీమ్ అంటూ రకరకాల విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వారి సొంత ఆనందం కోసం పోస్టులు పెడుతూ ప్రజలకు కూడా మంచి కామెడీ అందిస్తున్నారు.మరి వీరి వ్యాఖ్యలకు ,కాలజ్ఞానాలకు ఒరిగేది ఏమీ లేకపోయినా ప్రస్తుతానికి అయితే రాజంపేట నియోజకవర్గంలో సోషల్ మీడియాలో కొంతమంది చేసే హంగామా నవ్వులు పూయిస్తుంది.ఇది కేవలం హాస్య కోణం లోనే చూడండి,,,

## రీ సర్వే డిప్యూటీ తహసిల్దారుగా బాలాజీ, జూనియర్ అసిస్టెంట్‌గా ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు




**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దారుగా బాలాజీ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మదనపల్లిలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.కాగా ఇప్పటి వరకు ఇక్కడ రీ సర్వే డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించిన అనీషా వాల్మీకిపురం కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ మాట్లాడుతూ మండల రెవెన్యూ శాఖ ద్వారా మెరుగైన సేవలను ప్రజలకు అందించి,ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఆయనతోపాటు జూనియర్ అసిస్టెంటుగా ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు.అనంతరం బాధ్యతలు స్వీకరించిన రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ ని రెవిన్యూ అధికారులు సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికసితో భారతానికి అమృతకాలం సేవ ఐదు మండలాల అధ్యక్షులతో సమావేశం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** వికసిత భారతానికి అమృతకాలం సేవ, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు..... అభియాన్ కు సంబంధించి కో కన్వీనర్ తోట శ్రీనివాసులు అధ్యక్షతన.. రైల్వే కోడూరు నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులతో సమావేశం పుల్లంపేట కేంద్రంగా నిర్వహించుకోవడం జరిగింది.ఇందులో ప్రధానంగా రాబోయే కార్యక్రమాల గురించి విపులంగా వివరించారు.అందులో భాగంగా 19,వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు అన్ని మండలాల్లో భారీగా కార్యకర్తలు, మరియు పార్టీలకు అతీతంగా ప్రజలను భాగస్వాములను చేయడంతో పాటు మన ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి లాంటి అనేక విషయాల గురించి విపులంగా ప్రజలకు తెలియజేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, ముక్కా రూపేష్ రెడ్డి, రెడ్డి కృష్ణ రాయల్, కమలాపురం మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళను హింసించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ డిమాండ్**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : చేసిన అప్పు భర్త తీర్చలేదని భార్యను తాడుతో చెట్టుకు కట్టేసి,హింసించి దాడిచేసిన దారుణ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని,నిందితులపై చర్య తీసుకోవాలని,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.బాధితుల అప్పు మాఫీ చేయాలని కోరారు.సభ్యసమాజం తలదించుకునేవిధంగా ఉన్న ఈ అనాగరికచర్య చిత్తూరు జిల్లా,కుప్పం మండలం దాసేగానూరు పంచాయతీ,నారాయణపురం గ్రామంలో జరిగింది.ఇదే గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప ఇదే గ్రామానికి చెందిన మునికృష్ణప్ప దగ్గర తీసుకున్న అప్పును చెల్లించమని ఆయన భార్యను చెట్టుకు కట్టేశాడు.చిన్న పిల్లాడు ఏడుస్తున్నప్పటికీ



కనికరించకుండా అమానుషంగా ప్రవర్తించిన సంఘటనపై ప్రభుత్వం స్పందించి మునికృష్ణప్పపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి సొంత నియోజకర్గంలో ఈ సంఘటన జరగడం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అనాగరిక దాడులకు నిదర్శనం.ఇలాంటి ఫ్యూడల్ అణచివేత ఈ ఆధునిక కాలంలో కూడా కొనసాగడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేటి నుంచి ప్రసన్న ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీ పించా ప్రాజెక్టుపై వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం నేటి నుండి ప్రారంభమవుతుంది. బుధవారం ఉదయం 7 గంటలకు మహాగణపతి పూజ, సస్తి వాచనము కలశాపన అభిషేకము ఆకు పూజ నైవేద్యం తీర్థప్రసాదాలు జరుగును, 19వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు ఆంజనేయ స్వామి వారికి రుద్రాభిషేకం ఆకు పూజ నైవేద్యము తీర్థ ప్రసాద వితరణ అలాగే రాత్రికి ముడుంపాడు గ్రామం కురవపల్లి భజన బృందం భజన కార్యక్రమం జరుగును, 20వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు రుద్రాభిషేకం ఆకు పూజ నైవేద్యం తీర్థప్రసాదాలు వితరణ అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటల పైన ఆరు గంటల లోగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగునని అనంతరం రఘునాథ లక్ష్మీదేవి కుమారులు, మల్లికార్జున నాగార్జున, గార్లచే అన్నదాన కార్యక్రమం జరుగునని, అలాగే రాత్రి 8 గంటలకు వెంకటరమణ నాయక్ చంద్రకళ వారిచే ప్రసాదం వితరణ జరుగునని రాత్రి 9 గంటలకు శ్రీ వినాయక కోలాట బృంద వారిచే కోలాటం జిగిలి డాన్స్ కార్యక్రమం జరుగును అనంతరం రాత్రికి అంగరంగ వైభవంగా విద్యుత్ అలంకరణలతో, మంగళ వాయిద్యాలతో బాణా సంచలతో చాందినిలు తిరుగుతాయని అలాగే 21వ తేదీ శనివారం ఉదయం 5:30 నుంచి ఆకుల రాజగోపాల్ భోగి శెట్టి పద్మనాభం కంచన రాజమ్మ గుగ్గిళ్ళ శేషాద్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## మామిడి చిట్టచివరి కాయ అమ్మే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**-ప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దు**

**-టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుంది**

**-తోతాపూరి మామిడి పండించే రైతుల కోసం కలెక్టరేట్లో సమాచార కేంద్రం (24లి7) ఏర్పాటు**

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో పండే తోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్ముడుపోయే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దని, టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుందని, తోతాపూరి మామిడి పండించే రైతుల కోసం కలెక్టరేట్లో సమాచార కేంద్రం (24లి7) ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు తాసిల్దార్ కార్యాలయంలో తోతపురి మామిడికి మద్దతు ధర పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ.. మన జిల్లాలోని రైతులు దాదాపు 10 వేల హెక్టార్లలో తోతాపురి రకం మామిడి పండిస్తున్నారని, ఇప్పటికీ దాదాపు 50 శాతం వరకు పంట కొత పూర్తి అయిందని, దాదాపు 25 వేల మెట్రిక్ టన్నులు వివిధ మార్కెట్లకు వెళ్లిపోయిందని తెలిపారు. ఇంకనూ 25 వేల మెట్రిక్ టన్నులు పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. గత వారం వరకు ప్రతి రోజు 300 నుండి 400 మెట్రిక్ టన్నుల మామిడి మార్కెట్ కు వస్తుందని తెలిపారు. గత రెండు రోజుల నుండి 600 మెట్రిక్ టన్నుల వరకు పంట వస్తుందని తెలిపారు. ఇందులో 30 శాతం పంటను ఉత్తర భారతదేశం నుండి వచ్చే వ్యాపారులు ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర వ్యాపారులు తీసుకెళు న్నారని, మనకు దగ్గరలో ఉన్న తిరుపతి, చిత్తూర్ పల్ప్ యూనిట్ లలో మిగిలిన 60 నుండి 70 శాతం పంట వ్యాపారుల ద్వారా వెళు ందన్నారు. తోతాపూరి మామిడి పండించే రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని, ముఖ్య మంత్రి వర్యుల నిర్ణయం మేరకు ప్రతి రైతుకు కేజీ కి రూ.4 చొప్పున వారికి మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి 128 మార్కెట్లలో జిల్లాకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉద్యోగులను పెట్టి ఎక్కడెక్కడ ఎంత మామిడి వస్తుంది, ఏ వ్యాపారి కొంటున్నారు, ఎటువైపు వెళ్తుంది, ఏ రైతు నుండి కొన్నారు తదితర వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆయా రైతులు అమ్మిన ప్రతి కేజీకి సంబందించిన నగదు వారి ఖాతాలకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతు లకు మనదగ్గర పండేటటువంటి తోతాపూరి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ వారు కూడా అవగాహన కలిగి ఉండి రైతులందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం వారు అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందనే అపోహ వలన ఎక్కువ మంది రైతులు పంటని కోత చేసి త్వరగా మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారని, పల్ప్ యూనిట్ యొక్క స్టోరేజ్ సామర్థ్యం, ప్రొసెసింగ్ సామర్థ్యానికి మించి మనము తీసుకెళ్తే అక్కడ వెయిటింగ్ టైమ్ పెరుగుతుందన్నారు. దానిని నివారించడానికి మామిడి రైతులందరూ నెమ్మదిగా పక్వానికి వచ్చినటువంటి కాయలను మాత్రమే తీసుకురావాలని, ఆగస్టు మొదటి వారం వరకు చివరి కాయవరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన వాన శాఖ ద్వారా ఏ ఏ రైతు పంట ఎప్పుడు కోతకు వస్తుందో నిర్ణయించి వాటిని వ్యాపారులతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఒక సమాచార కేంద్రమును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇది 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎప్పటివరకు పంట వస్తే అప్పటివరకు ప్రభుత్వం తోతా పురి రకం మామిడి పంటకు నాలుగు రూపాయల మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ ఉద్యోగుల ద్వారా ప్రతి రైతుకు, రైతు గ్రూపులకు ఫోన్ చేసి వారికి సమాచారాన్ని అందజేసి వారి దగ్గర పండే పంటను టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు, పల్ప్ యూనిట్ లకు అందించడం జరుగుతుందని తెలిపారు.

# రైతన్నలు అధైర్యం వద్దు: కలెక్టర్ చామకూరి శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో మామిడి పండ్ల తోటల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం చేయూత అందిస్తున్నది, అందుకు రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు మండలంలోని మామిడి మార్కెట్ యార్డును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడే ఉన్న రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ మామిడి రైతుల దిగులు చెందాల్సిన అవసరం లేదని ముఖ్యంగా ప్రభుత్వం తోతాపురి మామిడికాయలకు ప్రైవేట్ మార్కెట్తో పాటుఅదనంగా తోతాపురికి నాలుగు రూపాయల ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని అన్నారు. ముఖ్యంగా మామిడి రైతులను ఎవరైనా తక్కువ నగదుతో కొంటే కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆమె రైతుల పట్ల ఎంతో అంకితభావంతో ఉన్నదని ప్రతి మామిడి రైతుకు అదనంగా నగదు ఆగస్టు చివరివారం వరకు ఈ నిబంధన వర్తిస్తుందని అన్నారు. అక్కడే ఉన్న వ్యవసాయ రైతులతో మామిడి వ్యాపార పరిస్థితిలను అడిగి తెలుసుకుని రైతులకు భరోసాను ఇచ్చారు. ఏ చిన్న సమస్య వచ్చిన ప్రభుత్వం అండగా ఉందని ఈ విషయాన్ని జిల్లా రైతులు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రైల్వే కోడూరు లోని తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి భూ సమస్యల పట్ల ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి, తహశీల్దార్ అమర్నాథ్ ,ఎంపీడీవో నాగార్జున ఎంఈఓ సుందరబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, విఆర్వోలు పిసిఎన్ బ్రదర్స్ ,మైసూరా వారి పల్లి సర్పంచ్ సంయుక్త, మండలంలోని మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు





**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఒకటవ వార్డు ఇంచార్జి,టిడిపి నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఆయన కుమార్తె స్వప్న, అల్లుడు శివ మరియు మురళిల సహకారంతో అమ్మచెరువు మిట్ట,చంద్రకాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు నోటుపుస్తకా ఖలు,విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరు కాగా టిడిపి నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,కంచర్ల మల్లికార్జున నాయుడులు శాలువాలతో సత్కరించి,పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. 67 లక్షల మందికి తల్లికి వందనం నిధులు జమ చేయడం, ఎస్.ఆర్.కె.వి.ఎం కిట్లను అందజేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 300 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు,విద్యా సామాగ్రిని వితరణ చేసిన డ్యాన్స్ రెడ్డెన్న కుమార్తె స్వప్న,అల్లుడు శివలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. పార్టీ కార్యక్రమాల్లోనే కాకుండా సమాజసేవ కార్యక్రమాల్లో డ్యాన్స్ రెడ్డెప్ప కుటుంబం ముందుండడం ప్రశంసనీయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ వీరి కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు,విద్యాసామాగ్రిని అందజేశారు.

# ఏపీ అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేస్తున్న మంత్రి నారా లోకేష్

## తెలుగుదేశం పార్టీ యువనాయకుడు లోకేష్ కొణిదెల ప్రశంస



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : ఏపీ అభివృద్ధిలో మంత్రి నారా లోకేష్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనాయకుడు లోకేష్ కొణిదెల ప్రశంసించారు. మంగళవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో మంత్రిని లోకేష్ కొణిదెల మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా యువగళం పాదయాత్రలో మధుర స్మృతులతో రూపొందించిన వాయిస్ ఆఫ్ ద పీపుల్ పుస్తకాన్ని లోకేష్ కొణిదెలకు మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ ఐటీ మంత్రిగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులను తీసుకొస్తూ మరోవైపు తల్లికి వందనం అమలు చేసి విద్యాశాఖ మంత్రిగా విద్యార్థుల తల్లిదండ్రుల చేత శభాష్ అనిపించుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ ఆయన చేతుల మీదుగా వాయిస్ ఆఫ్ ద పీపుల్ పుస్తకాన్ని అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు , ఏకగ్రీవంగా ఎన్నిక



యుఈఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనపర్తి కిరణ్ కుమార్,



యుఈఈ యు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏవి రమణ,



యుఈఈయు రాష్ట్ర కమిటీ సభ్యులు వి సుబ్రహ్మణ్యం

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, రెగ్యులర్, బి 18 29 సిఐటియు, అనుబంధం, రాష్ట్ర 11వ మహాసభలు ఈనెల,14 ,15, గుంటూరులో విజయవంతగా ముగిశాయని, ఈ మహాసభల్లో, రాష్ట్ర అధ్యక్షులుగా, డి సూరిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పి. సుదర్శన్రెడ్డి,అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు నుండి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కనపర్తి కిరణ్ కుమార్, రాయచోటి నుండి రాష్ట్ర కమిటీ సభ్యులుగా , ఏవి రమణ, రైల్వే కోడూరు నుండి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా వి.సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, మంగళవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ మమ్ములను ఎన్నుకున్న రాష్ట్ర రాష్ట్ర కమిటీకి, సిఐటియు రాష్ట్ర నాయకులకు వారికికృతజ్ఞతలు తెలియజేశారు. తమ పైన ఉంచిన, బాధ్యతను, విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు సమస్యలపై నిజాయితీగా, ఉద్యోగులు కార్మికులు, హక్కుల కోసం, రాజి లేని పోరాటం చేస్తామని , సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలియజేశారు.

# రామాపురం మండల పరిశీలకుడిగా యనమల భగవాన్ సహాయ రెడ్డి



**సుండుపల్లె మేజర్న్యూస్ :** సుండుపల్లి అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నియోజకవర్గ రామాపురం మండలానికితెలుగుదేశం పార్టీ మండల పరిశీలకుడి (అబ్జర్వర్) గా సుండుపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు యనమల భగవాన్ సహాయ రెడ్డిని మంగళవారం నియమించినట్లు పార్లమెంటు మేనేజర్రెడ్డి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంద ర్భంగా భగవాన్ సాహయరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి రామాపురంకి పరిశీలకుడిగా నియ మించడం సంతోషదాయకం అన్నారు. పార్టీ ఆదేశానుసారం పనిచేస్తామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సాయం

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలం, కదిరినాథుని కోట పంచాయతీ కాసిపల్లికి చెందిన జల్లా రామ్మూర్తి (51) జెసిబి నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం ఢీకొని రోడ్డు పక్కన పడ్డాడు. ఈ ప్రమాదంలో రామ్మూర్తికి తలకు బలమైన దెబ్బ తగలడంతో కోమాలోకి వెళ్ళాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బెంగళూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. రెండు నెలలుగా చికిత్స చేయించారు. సుమారు 30 లక్షలు దాకా ఖర్చు చేశారు. కోమ నుండి బయటకు వచ్చి ఇప్పుడిప్పుడే కోలు కుంటున్న అతనికి అతనితోపాటు ములకలచెరువు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నతపాఠశాలలో1988-89వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకొన్న చిన్ననాటి స్నేహితులు విషయం తెలుసుకొని గ్రూపులో ఒకరినొకరు సమాచారం ఇచ్చుకొని ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించుకున్నారు. మంగళవారంరోడ్డుప్రమాదంలో గాయపడిన మిత్రుడిని సందర్శించి, కుటుంబాన్ని పరామర్శించి రామ్మూర్తి భార్య శోభారాణికి పదో తరగతిలో చదువుకొన్న మిత్రులందరూ కలసి రూ.50 వేల రూపాయలను ఆర్థిక సాయంఅందిం చారు. చిన్ననాటి స్నేహితుడి కోసం ఆర్థిక సాయంఅందించిన మిత్రులందరికీ రామ్మూర్తి భార్య కృతజ్ఞతలు తెలియజేసింది. పరా మర్శించిన వారిలో సయ్యద్ భాష,వెంకటకృష్ణ,నరసింహులు, ప్రతాప్ కుమార్, మస్తాన్ వల్లి తదితరులు ఉన్నారు.



# వైసిపి నాయకులు ఓర్వలేక అసత్య ప్రచారాలు

తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయములో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కుటుంబ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ఆంధ్ర రాష్ట్రంలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి మరియు ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకంతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసామన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం తల్లికి వందనం అనే పథకం కింద విద్యార్థులను మరియు ప్రజలను మోసం చేశారని, తల్లికి వందనం పథకం కింద ఒక ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు డబ్బులు అని చెప్పి ఒక ఇంట్లో ఒక విద్యార్థికి డబ్బులు వేశారని, కానీ ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలనే ద్యేయంతో ప్రతి ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్న వారందరికీ ఖాతాల్లో డబ్బులు జమ చేసి వైసిపి నాయకులకు కళ్ళు తిరిగేలా చేసామని అని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ మంచి కార్యక్రమాన్ని ఓర్వలేక ప్రజలకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఈ మోసపూరిత రాజకీయాలను మరియు అక్రమాలను వదిలి ప్రజలకు మంచి చేయడంలో సహకరిస్తే బాగుంటుందని లేదంటే ఈసారి ప్రజల మధ్యలోకి కూడా ప్రజలు రానివ్వరని అన్నారు. అలాగే తల్లికి వందనం అర్హులై తమ ఖాతాల్లో డబ్బులు జమ కాని వారు వచ్చేనెల జులై 5వ తేదీ వరకు గడువు ఉందని వారి సంబంధిత గ్రామ సచివాలయాల్లో అర్జీలు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో తంబళ్లపల్లె నియోజకవర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను తీర్చడమే తమ ధ్యేయం : ఎంపీపీ



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** ప్రజల అవసరాలు తీర్చడమే తమ ధ్యేయమని మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యలను తీర్చడమే తమ ధ్యేయమని తెలిపారు. ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా కుల మతాలతో సంబంధం లేకుండా ప్రజల సమస్యలను తీర్చినవాడే నిజమైన నాయకుడు అన్నారు. అటువంటి వారిలో జగనన్న ఒకరన్నారు. ఇటీవల ప్రభుత్వం గోకులాలు మరియు నీటి తొట్టెలు మంజూరు చేయడంజరిగింది. వాటిని రైతులు నిర్మించుకోవడానికి వీలు కలిగిస్తూ నిర్మాణం పనులు చేపట్టడం కొరకువెంటనే ఆమోదం తెలిపారు. అర్హత పట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. పార్టీకి అతీతంగా పనిచేసినప్పుడే ఆ అధికారి గానీ నాయకులు గానీ గుర్తింపు ఉంటుంది అన్నారు. నిజమైన అర్హత గల వారికి అందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నాయకులు తమ పార్టీ వ్యక్తులకే అర్హత ఉన్నా లేకున్నా వారికి ప్రభుత్వ పథకాలు అందించడం ఇప్పటికైనా అటువంటి ఆలోచనలను పక్కనపెట్టి, కక్ష రాజకీయాలు పక్కనపెట్టి అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. ప్రజల సమస్యలను తీర్చిన వాడే నిజమైన నాయకుడు నిజాయితీగల అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రామచంద్రారెడ్డి ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ప్రకటించిన యుద్ధాన్ని ఇజ్రాయల్ వెంటనే ఆపాలి

– ఇస్కాఫ్ ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ సదస్సు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారత సహకార స్నేహ సంఘం (ఇస్కాఫ్) ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలో మంగళవారం పాలస్తీనా సంఘీభావ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సు నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఇస్కఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. శివకుమార్ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయల్ దాడులు వెంటనే ఆపాలని,యుద్ధం ఆపకపోతే లక్షలమంది అమాయక ప్రజలు,మహిళలు,విద్యార్థులు,పసి పిల్లల ప్రాణాలను సైతం ప్రాణాలు కోల్పోతారన్నారు. పాలస్తీనా ప్రజలు తిండి,నీళ్లు లేక వైద్యం అందక ప్రతిరోజు యుద్ధ భయంతో స్మశాన గుట్టల్లో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా యుద్ధోన్మాదం కారణంగా ఇజ్రాయల్ కు ఆయుధాలను విక్రయించి మద్దతునివ్వడం వలనే ఈ యుద్ధం జరుగుతున్నదన్నారు. ఇజ్రాయల్ లక్షలమంది అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నదని ప్రధానమంత్రి మోడీ ఈ యుద్ధం ఆపడానికి ప్రయత్నం చేయకుండా అమెరికాకు మద్దతుగా నిలిచాడని ఇది చాలా దారుణమని పేర్కొన్నాడు. దాదాపు 40 సంవత్సరాలకుపైగా యుద్ధం చేయడం దీనికి అమెరికా ప్రోత్సాహం కల్పించడం దారుణమని,ప్రపంచ దేశాలు దీన్ని ఖండించాలన్నారు. ఈ సదస్సులో ఇస్కఫ్ నాయకులు శ్రీరాములు ,ప్రసాద్,సుధాకర్,కోన భాస్కర్ పాల్గొన్నారు.

# నందలూరు చేరుకున్న బలిజల రిజర్వేషన్ పోరాట యాత్ర




**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో బలిజలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఒంగోలు కాపు యువనేత నాసా ప్రసాద్ గారు,శ్రీ కాళహస్తికి చెందిన రాఘవయ్య తదితరులు చిత్తూరు నుండి అమరావతి వరకు సాగిస్తున్న పాదయాత్ర నందలూరు కు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి నందలూరు బలిజ నాయకులు మద్ధతు గా నందలూరు బ్రిడ్జి నుంచి బస్టాండు వరకు పాదయాత్రలోపాల్గొన్ని ప్రసాద్‌కి, రాఘవయ్యకి తదితరలకు శాలువలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాసా ప్రసాద్,రాఘవయ్య లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వెను వెంటనే బలిజల కు రిజర్వేషన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాల న్నారు. చిత్తూరు నుంచి కొనసాగిస్తున్న ఈ పాదయాత్ర నెల్లూరు, వెంకటగిరి,రాపూరు, చిట్వేలు ,రాజంపేట, నందలూరు మీదుగా సాగిస్తున్న ఈ పాదయాత్ర అమరావతికి చేరుకొని అక్కడ ముఖ్యమంత్రికి,ఉప ముఖ్య మంత్రికి వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండలానికి చెందిన బలిజ నాయకులు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

# చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన సుండుపల్లె ఎమ్మార్వో మహబూబ్ చాంద్



**రాజంపేట,మేజర్ న్యూస్ :** మంగళవారం మధ్యాహ్నం రాజంపేట టిడిపి కార్యాలయం నందు రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాద పూర్వకంగా .సుండుపల్లె ఎమ్మార్వో మహబూబ్ చాంద్ కలిశారు. అనంతరం సుండుపల్లెమండలసమస్యలగురించి వారిరువురుచర్చించడంజరిగినది. ఈ సం దర్భంగా చమర్తి మాట్లాడుతూ సుండుపల్లి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో కి సూచించడం జరిగినది.

# ఆటోలకు రికార్డులు లేకుంటే జరిమానా తప్పదు

– ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి

**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించినలైసెన్సు,ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని మంగళవారం మా మండలం పరిధిలో గల పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై మల్లికార్జున రెడ్డీ చేశారు ఆటో డ్రైవర్లు వాహనాలను ఎప్పుడు పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా విడిగా తమ స్టాండ్‌లోనే నిలబెట్టాలని, ట్రాఫిక్ కు అంతరాయం కలగ కుండా చూసుకోవా ల్సిన బాధ్యత మీదే అని అని , అలా కాదని ఆటోలను ఎక్కడ అంటే అక్కడ నిలబెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీస్ వారు వెనకాడరుఅనిఅన్నారు. కనుక ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు సంబంచిన పేపర్ లను విధిగాతమతోఉంచుకోవాలని, తనిఖీల సమయంలోరికార్డ్సలేకపోతే జరిమానా విధించడం జరుగును అని తెలియజేశారు. ఆటోలపై స్టికర్‌లు వేసుకోవాలని అన్నారు.



ఆటో డ్రైవర్లు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

సూర్య
www.suryaa.com

బుధవారం
18 జూన్ 2025

## రైతు సేవ కేంద్రాలలో "పొలం పిలుస్తోంది కార్యక్రమం"



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయం రెండో సచివాలయంలో అలాగే సుండుపల్లి సచివాలయం 3 నందు రైతు సేవ కేంద్ర ములలో పొలం పిలుస్తుంది కార్యక్రమంనకు సహాయవ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) శ్రీలత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మనకు ఖరీఫ్ సీజను ప్రారంభ మైన సందర్భంగా సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ద్వారా 40 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని. కాబట్టి రైతు సోదరులందరూ కూడా మీ యొక్క పట్టాదారుని పాస్ పుస్తకం తీసుకొని వెళ్లి మీ సమీప రైతు సేవా కేంద్రములో రిజిస్ట్రేషన్ చేసుకుని వేరుశనగకాయలను తీసుకోవాల్సి ందిగా కోరడమైనది. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కు సంబంధించి పెండింగ్ లిస్టులో ఏ రైతు సోదరులు ఉంటారో వారు కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా, ఆర్ఎస్కే సిబ్బంది ముకుందెర్, మల్లికార్జున, ఏపీ సీఎం సిబ్బంది, రైతులు,పాల్గొన్నారు.



## ఎమ్మార్వో దామోదర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండల రెవెన్యూ అధికారిగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న దామోదర్ రెడ్డికి టిడిపి నేతలు ఒంటిమిట్ట తాసిల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా వచ్చిన దామోదర్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి సీనియర్ తెలుగుదేశం పార్టీ స్పెషల్ క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఏం వి రమణ కత్తి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ముదినేపల్లి క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను సందర్శించిన బీజేపీ యువనాయకులు చిన్నరెడ్డి గోవర్ధన్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం ముదినేపల్లి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను సందర్శించిన బీజేపీ యువ నాయకులు చిన్న రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆయనకు కోచ్ సభ్యులు పవన్ కుమార్, ఢిల్లీ శేఖర్ ఆయనకు శాలవ కప్పి సత్కరించారు, యువత క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే జహాను విమర్శించే హక్కు వైసీపీ నాయకులకు లేదు

– ఆయనకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకపోతున్నారు – ఘాటుగా విమర్శించిన టిడిపి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా వైసిపి నేతలు విలేకర్ల సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాపైన తప్పుడు ఆరోపణలు చేస్తూ మాజీ మంత్రి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ విమర్శించారు. మంగళవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ వైసిపి నాయకుల తప్పుడు ఆరోపణలపై మండిపడ్డారు. అక్రమాలు,దౌర్జన్యాలకు పాల్పడుతూ బడుగు,బలహీన దళిత వర్గాలను విస్మరించి పాలన సాగించిన వైసిపి నాయకులకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం,ప్రజా పాలన అంటే విడ్డూరంగా ఉందని విమర్శించారు. పల్లె పండుగల పేరుతో 12 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా సిమెంట్ రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని,జడ్పీ హైస్కూల్ ఆవరణంలో 50 లక్షల రూపాయలతో విద్యార్థుల కోసం డైనింగ్ హాల్ నిర్మించిన విషయం వైసిపి నాయకుల కళ్ల కు కనపడలేదా అని నిలదీశారు. వైకాపా పార్టీ నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మదుకు సంక్షేమం,అభివృద్ధి అంటే తెలుసా అని ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్లు ఒకేసారి నాలుగు వేలకు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే న్నారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలను దగ్ధం చేసిన నీచ చరిత్ర ప్రతి పక్షానిదని ఆరోపించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాను తాకాలంటే లక్షమంది పసుపు సైన్యాన్ని దాటుకు రావాలని హెచ్చరించారు. అభివృద్ధికి అడ్డుకునే విధంగా మీ చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు. నోరు అదుపులో పెట్టుకునే మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీలకంఠ,మైనార్టీ నాయకులు ఎస్.ఎం. రఫీ,నాదెళ్ల శివప్రసాద్,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్,బాలుస్వామి,కత్తి లక్ష్మన్న,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప,సర్పంచ్ ప్రభాకర్,బీదం గురునాథ్ యాదవ్,నయాజ్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,రాధా, జాఫరున్నిషా,నందిని రాయల్,క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బోనాసి జాన్ బాబు,చెంద్రాయుడు,ఆర్.ఎస్ షంషీర్,యుగంధర్,పెరవలి మధు,టౌన్ బ్యాంకు సోమశేఖర్,చిన్న మహేష్,జోళపాలెం దేవేంద్ర,(చిన్ని),పూల మురళి,మంజునాథ్,హసీనా తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన గోడలతో మా కుటుంబానికి పొంచి ఉన్న ప్రమాదం

– రాజేశ్వరి కుటుంబ సభ్యుల ఆందోళన – సబ్ కలెక్టర్,తహసిల్దార్,మునిసిపల్ కమిషనర్లకు వినతి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మా పొరుగింటి వారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో గోడలు కూలిపోతున్నాయని దీంతో మా కుటుంబానికి ప్రమాదం పొంచి ఉందని మూడో వార్డు,జన్మభూమి కాలనీ 3-148-14-12-1-బిలో నివాసముంటున్న గుడితి రాజేశ్వరి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వారు విలేకరులకు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ మా ఇంటికి ఉత్తరం వైపున ఉన్న వారు 30 ఏళ్ల కిందట ఇంటిని నిర్మించారని ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరిందని,ఇటీవల కొంత గోడ కూలి మాఇంటి వైపున పడిందన్నారు. ఆ సమయంలో మేము,ఆ ఇంటిలోనివారుఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింద న్నారు. దీంతో తాము మదనపల్లి మున్సిపల్ కమిషనరుకు సమస్యను తెలియజేయగా ఆమె వెంటనే సదరు సమస్యను పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది ఆదేశించారన్నారు. అదేవిధంగా ఇంటి యజమానుల సైతం పాత గోడలను తొలగించి నూతనంగా ఇంటిని నిర్మించుకోవాలనిసూచించారన్నారు. అయినప్పటికీఇంటి యజమాను లు కూలినచోట తిరిగి గోడను నిర్మిస్తుండగా తాము ఆక్షేపణ చేశామ న్నారు. ఈ సమస్యపై సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సబ్ కలెక్టర్,తహసిల్దార్,మునిసిపల్ కమిషనర్లకు అర్జీలు సమర్పిం చామన్నారు. వారుకూడావెంటనే స్పందించి పాడుబడిపోయిన గోడలని తొలగించాలనిసంబంధిత సిబ్బందిని ఆదేశించారన్నారు. భవిష్యత్తులో గోడలు కూలితే మా ప్రాణాలకు ముప్పు పొంచి ఉంద న్నారు. మేము చేనేత మగ్గాలు నేస్తూ జీవనం సాగిస్తున్నామని, ఇప్పటికైనా సచివాల యం సిబ్బంది స్పందించి శిథిలావస్థకు చేరిన గోడలను పరిశీలించి వాటిని తొలగించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్ర సౌత్ జోన్ అండర్ 15 జట్టుకు ఎంపికైన నందలూరు వాసి

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు క్రీడా మైదానంలో గల క్రికెట్ సబ్ సెంటర్ నందు శిక్షణ పొందుతున్న హనుమంతు పూర్విజా ఆంధ్ర సౌత్ జోన్ అండర్ 15 జట్టుకు ఎంపికైనట్లు కోచ్‌ఫిరోజ్ ఖాన్ లోడీ తెలిపారు. ఉమ్మడికడపజిల్లాక్రికెట్ అసోసి యేషన్ సహకా రంతో నందలూ రు మండలం లో ఏర్పాటు చేసిన క్రికెట్ సబ్ సెంటర్ నందు ఫాస్ట్ బౌలింగ్ లోకోచింగ్ తీసు కుంటూ తనదైన శైలిలో రాణి స్తున్న పుర్విజా ను గుర్తించిన కోచ్ గత నెలలో ఉమ్మడి కడప జిల్లా జట్టుకు జరిగిన ప్రాబబుల్ కు నందలూరు సబ్ సెంటర్ నుండి 5 మంది మహిళ క్రికెటర్లను పంపగా వారిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన హను మంతు పూర్విజా తుది జట్టుకు ఎంపికైంది. నెల్లూరు జిల్లాలో జరిగిన జిల్లా క్రికెట్ మ్యాచ్ లు కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల మధ్య జరిగిన మ్యాచులో అత్యధిక వికెట్లు తీయడం జరిగింది. అందులో భాగంగా పూర్విజా సౌత్ జోన్ అండర్ 15 జట్టుకుఎంపికకావడం జరిగింది అని తెలిపారు. నందలూరు సన్ సెంటర్ క్రికెట్ ఇన్చార్జి కోచ్ గయాజ్, కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ శివ కోటి, గ్రౌండ్ మెన్ హరికృష్ణ లు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్‌రెడ్డి,కార్యదర్శి రెడ్డి ప్రసాద్, జిల్లా క్రికెట్ ఆర్గనైజర్ ఖాజా మొహిద్దీన్ మహిళా క్రికెట్ కో ఆర్డినేటర్‌విష్ణుమోహన్‌లకు ప్రత్యే కదన్యవాదములు తెలిపారు.



అండర్ 15 జట్టుకు ఎంపికైన పూర్విజా (ఫైల్ ఫొటో)

# ఈనెల 19న యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, మేజర్‌న్యూస్ :** ఈనెల 19న హార్సిలీ హిల్స్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈనెల 19న హార్సిలీ హిల్స్లో వెయ్యి మందితో నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్స్లీహిల్స్‌లో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, దీనికిసంబంధించినఅన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్ర మాలను జిల్లా వ్యాప్తంగా వివిధ పర్యాటక కేంద్రాలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈ నెల 19న హార్సిలీ హిల్స్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చూసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం ను ప్రత్యేకంగా ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లాపర్యాటకశాఖ అధికారి నాగభూషణం, పిడి డిఆర్‌డిఏ సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారి లక్ష్మీపతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# వైసీపీ మహిళా ప్రజాప్రతినిధుల మృతి దురదృష్టకరం

– నివాళులర్పించిన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : మదనపల్లె మండలం రామాచార్లపల్లికి చెందిన అక్కయమ్మ,రామసముద్రం మండలం చొక్కవాండ్లపల్లికి చెందిన రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారిరువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకురాళ్లు వీరి పార్టివ దేహాలకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మదనపల్లె రూరల్ రామాచార్లపల్లికి చెందిన శ్రీనివాసులు సతీమణి అక్కయమ్మ 5వ వార్డు సభ్యులు. అక్కయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు కత్తిరాజు, రహమతుల్లా,షఫీ,చంద్ర,జగదీష్,చైతు,మురళి,లక్ష్మీదేవి,గంగాధర్,మిలటరీ మల్లికార్జున ,శ్రీకాంత్, జబివుల్లా,అబ్దుల్లా వైసిపి నాయకులు వెళ్ళారు. రామసముద్రం మండలం పురంవాండ్లపల్లె గ్రామం చొక్కవాండ్లపల్లి చెంగారెడ్డి సతీమణి సర్పంచిగా వున్నారు. రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. రత్నమ్మ పార్దివ దేహానికి నిస్సార్ అహమ్మద్ నివాళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు .నిస్సార్ అహమ్మద్ తోపాటు కేశవరెడ్డి,రమణా రెడ్డి,గెవన్న,బాలాజీ, స్వామి,ఈశ్వర్ రెడ్డి,రాధారెడ్డి,రెడి వీరయ్య గౌడ్,సుబ్బారెడ్డి,సుగుణన మూర్తి,మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి,శ్రీకాంత్,అబ్దుల్లా,జబివుల్లా హాజరైనారు.



# ఫుట్పాత్ పై ఉన్న అడ్డంకులను తొలగించకపోతే చర్యలు తప్పవు

ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజుల్లుతున్న ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం ఉన్న మండల కేంద్రంలో ఆర్ అండ్ బి నిర్మించిన ఫుట్పాత్ పై ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మంగళవారం ఫుట్ పాత్ పక్కన ఉన్న దుకాణాలకు నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్ అండ్ బి నిర్మించిన ఫుట్ పాత్ పక్కన ఉన్న దుకాణదారులు వారి సామాన్లను, సూచిక బోర్డులు, ఫుట్‌పాత్‌పైఅడ్డుగా ఉంచడంతో ప్రయాణికులకు, మండల ప్రజలకు , భక్తులకు అసౌకర్యం కలుగుతుంది. అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రీన్ అంబాసిడర్లు శుభ్రం చేస్తుంటే వారు శుభ్రం చేసిన వెంటనే అక్కడ అపరిశుభ్రం చేస్తున్న నేపాధ్యాన ఈ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. ఈ నోటీసులు ముట్టిన మూడు దినములలో ఫుట్పాత్ పై అడ్డంకులు తొలగించాలని, అలా తొలగించిన ఎడల వారిపై ఏపీపీ ఆర్ యాక్ట్ 1994 చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పాఠకుల లేఖలు




### ముఖచిత్ర కథనం

సాగర గర్భంలో జరుగుతున్న విధ్వంసం గురించి విపులంగా ఈ ఆదివారం అందించిన వ్యాసం బాగుంది. వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. రచయితకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

ఆదివారం అనుబంధం

సూర్య

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## సాహిత్యం

### మట్టి రేణువు



మట్టి రేణువు అనుకొని
ప్రపంచం నిన్ను తీసిపడేయచ్చు
మట్టి రేణువు ఒకనాడు అమ్ముడుపోతుంది
ఒకనాడు నువ్వు చెప్పింది
వేదంగా ప్రపంచం భావిస్తుంది
నీ గీతం వేరేవారు ఆలపిస్తారు
నీ గుర్తులు ప్రపంచం మోస్తూఉంటుంది
నువ్వు వెళ్లేదారిలో ముళ్లకంపలు
నీ మనసులో భాధ ప్రకంపనలు
ఒకనాడు వదిలివేసినవారు
నీ చెంతకు చేరతారు
ప్రవాహం ఎక్కడ ఆగిపోదు
నీవే ఒక ప్రవాహంలా మారిపో
అందరిని కలుపుకొని ముందుకుపో
ఈ బంధాలు తెగిపోనీయకు
పూల దండలో దారం తెగిపోనీయకు
చీకటి నిలిచిఉంటుంది కొంతసేపు
సూర్యోదయం చీకటిని
పారద్రోలుతూఉంటుంది
ఇదే వెలుగు నీడల వేదం
ఇదే జీవిత సత్యం

**అరుణ డేనియల్, బెంగళూరు**

### మార్పు ఒక్కటే శాశ్వతం



కాలం క్షణాలు యుగాలుగా
పగలూ రాత్రులుగా
నిరాటంకంగా కదులుతూనే ఉంటుంది
సృష్టిలో శాశ్వతం మార్పు ఒక్కటే!
ఎన్నో మార్పులు
కొన్ని గాయాలు చేస్తాయి
మరికొన్ని గెలుపు గేయాలవుతాయి
కలత చెందకు కలను వీడకు!
సృష్టించే వాడివి నీవు కానపుడు
నీకు ప్రాప్తించిందే మహా ప్రసాదం
నీకెంత చెందాలో నీచేతిలో లేదు
అందని చెందని వాటికై చింత వొద్దు!
కుప్పెడు లో చేయి పెట్టి తీస్తే
నీకు వచ్చేది గుప్పెడే కుప్పెడు కాదు
బాధలు లేని బ్రతుకు ఉంటుందా
ఈత రాకుండా చేప బ్రతుకుతుందా!
ప్రతి మార్పులో ఉంటుంది ఓ కొత్త
ఆరాటమే కాదు పోరాటమూ కావాలి
ఓర్పు నేర్పు ఉంటే
విజయం నీ దరి చేరుతుంది!
ప్రకృతిలో ప్రతిదీ ఓ ఏర్పాటు
ఆటా ఉంటుంది వేటా ఉంటుంది
పులికి ఆట, జింకకు వేట
తినాలని పులికి బ్రతుకాలని జింకకు!
అలా అని
పులి సంతతి పెరగలేదు అంతగా
జింక జాతి అంతరించలేదు
రెండూ ఉండేవి అదే అడవి!
గాయాలు చేసిన కాలమే
మానే లేపనం పూస్తుంది!
రోదిస్తూ ఉంటే గతంలోనే ఉంటావు
శోధిస్తే భవిష్యత్తును చూస్తావు!
నెలవంకను చూసి బెంగపడుతే ఎలా?
పక్షమయితే
నిండు చంద్రుడు పండుగే కదా!

**అగ్గయ్య.జి 9849525802**

# రైల్వే కోడూరులోని శ్రీ వర్షా ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్ :** మంగళవారం ఉదయం రైల్వే కోడూరు లోని శ్రీ వర్ష ఫుడ్ ప్రోడక్ట్ పరిశ్రమలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంపెనీ కెపాసిటీ, ప్రాసెసింగ్, తదితరు విషయాలను పరిశ్రమ మేనేజ్మెంట్తో చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది పడకుండా హార్టికల్చర్ అధికారులను, వీఆర్వోలను, పోలీస్ సిబ్బందిని నియమించి క్యూ మేనేజ్మెంట్,టోకెన్ సిస్టం, తదితర అంశాలపై ఫ్యాక్టరీ వారికి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అం తకుముందు రైల్వే కోడూరు మండల పరిధిలోని మైసూర్ వారి పల్లి గ్రామపంచాయతీలో ఉన్న మామిడికాయల యార్డ్లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మామిడి కాయల రైతులు డీలర్ల సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ హాజర





య్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మామిడికాయల రైతులు ఎటువంటి ఆందోళనచెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మామిడి రైతుల యొక్క ఇబ్బందులు గుర్తించి ఫ్యాక్టరీలు ఇచ్చే ధర కాకుండా కిలోకి నాలుగు రూపాయలు చొప్పున రైతుకు ఇవ్వడం జరుగుతుందని ఈ నగదును వారి ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులను మోసగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో,ఎంపీడీవో, హార్టికల్చర్, రైతులు, డీలర్లు, ఫ్యాక్టరీ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ మోహన్ రాజు చొరవతో దిగివచ్చిన అధికార యంత్రాంగం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల లాలవేసి విద్యార్థుల సమస్యను తల్లిదండ్రుల సమస్యను పరిష్కరించేందుకు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు చొరవతో అధికార యంత్రాంగం కదిలి వచ్చింది. మంగళవారం లో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న తల్లిదండ్రుల ఆందోళన జరుగుతున్న తల్లిదండ్రులు ఆందోళన వద్దకు కడప జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్, కడప రెవెన్యూ డివిజన్ అధికారి జాన్ ఇర్విన్ చేరుకుని తల్లిదండ్రుల సమస్యను పరిష్కరించేందుకుపాఠశాలతల్లిదండ్రులకమిటీపెద్దలతో చర్చించారు. చర్చల అనంతరం తొలగించిన 6 7 8 తరగతులను మళ్లీ తెప్పించాలంటే మూడు నెలలు గడువు కావాలని దాని తర్వాత రెండవ విడతలో 6 7 8 తర్వాతలను తప్పక అమలు చేస్తామన్నారు. అలాగే ఈ మూడు నెలలు చిన్న కొత్తపల్లి లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 6 7 8 తరగతులు చదువుతున్న 52 మంది విద్యార్థులను కొత్త మాధవరం జడ్పీహెచ్ఎస్ కు పంపేందుకు ప్రయాణ భత్యం 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇదంతా నమ్మాలంటే తమకు నిఖితపూర్వకంగా లేఖ రాసి జిల్లా విద్యాశాఖ అధికారి, కడప రెవెన్యూ డివిజన్ అధికారి సంతకాలు చేసి ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. వారి కోరిన డిమాండ్ మేరకు అధికారులు ఇచ్చిన హామీలను లిఖితపూర్వకంగా లేఖ రాసి జిల్లా విద్యాశాఖ అధికారి, కడప రెవెన్యూ డివిజన్ అధికారి సంతకాలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. శాంతించిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద చేస్తున్న ఆందోళనను విరమించారు.



# ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మహిళపై దాడి అమానుషం

– మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు హోంమంత్రికి కనబడలేదా...? – మహిళ లోకానికి వైఎస్ఆర్సిపి అండగా ఉంటుంది – షమీం అస్లాం,వరపన మానూజా రెడ్డి వ్యాఖ్యలు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు హోంమంత్రి వంగలపూడి అనితకు కనబడడం లేదా అని ఏపీఎండిసి మాజీ చైర్ పర్సన్ గుండ్లూరు షమీం అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆదేశాల మేరకు అవెన్యూ రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా గతి తప్పిందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన కుప్పంలో తీసుకున్న అప్పు తీర్చలేదని ఓ మహిళను తన్నుకుంటు, ఈడ్చుకుంటూ



వెళ్లడమే కాకుండా చెట్టుకు కట్టేసి ఆ మహిళపై చెప్పులతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని గొప్పలు చెప్పడమే తప్ప,అందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించడానికి ముందుంటారని, మహిళలపై అఘాత్యాలు జరుగుతుంటే కళ్లుమూసుకొని ఉన్నారని విమర్శించారు. ఇకనైనా రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై అఘాత్యాలని అరికట్టేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,హోం మంత్రి అనితలు చర్యలు చేపట్టాలని,లా అండ్ ఆర్డరుని కాపాడాలని సూచించారు. రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులకు మాజీ ముఖ్యమంత్రి జగన్, వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కుప్పానికి వెల్లి బాధితురాలిని పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాళ్లు నాగమణి,వినుతా బాయి,మేరీ షమీ,శ్యామల,అమ్మాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# కళాంజలి వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రాజంపేట,మేజర్న్యూస్ :** రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కళాంజలి సంస్కృతి సంస్థ ఈనెల 29వ తేదీ నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పాటల పోటీల వాల్పోస్టర్లను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు కళాకారులు కారణ జన్ములని పేర్కొన్నారు ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతిని పుంస్కరించుకొని పాటలు పోటీలు నిర్వహిం చడం ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ వై కోమ్ నడియా మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ అధికారి హరి, కళాకారుడు ఎస్ కళాంజలి తదితరులు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**